క్లుప్తంగా

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి



పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న వెంకటేశం

బంట్వారం: గ్రామీణ యువత క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో ఆడాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం అన్నారు. గురువారం మండల పరిధిలోని తొర్మామిడిలో రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఉద్యోగ నియామకాల్లో కూడా క్రీడాకారులకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆర్గనైజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పరామర్శ

తాండూరు: ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ జయప్రసాద్‌ను శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల జయప్రసాద్ తండ్రి పరందాములు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పట్నం మహేందర్‌రెడ్డి డాక్టర్.జయప్రసాద్ నివాసానికి వెళ్లి ఓదార్చారు. పరందాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, కరణం పురుషోత్తంరావు, సిద్రాల శ్రీనివాస్, బిర్కట్ రఘు తదితరులున్నారు.

బంగారు ముక్కుపుడక అందజేత



ముక్కుపుడకను ఉత్సవ కమిటీకి అందజేస్తున్న రాఘవేంద్రచారి

కుల్కచర్ల: అమ్మవారికి బంగారు ముక్కుపుడకను అందజేసి తన భక్తిని చాటుకున్నారు మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్రచారి. హనుమాన్ దేవాలయం పరిధిలో ఏర్పాటు చేసిన అమ్మవారికి కుల్కచర్లలోని రాఘవ జ్యువెలర్స్ యజమాని రాఘవేంద్రచారి గురువారం బంగారు ముక్కుపుడకను అందజేశారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



అంబయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న రుద్రారం గ్రామస్తులు

కొడంగల్: కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన అంబయ్యగౌడ్‌ను గ్రామస్తులు గురువారం సన్మానించారు. తమ గ్రామానికి చెందిన బీసీ వర్గం నాయకుడికి ఏఎంసీ చైర్మన్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అంబయ్య గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

ఎంపీడీఓ డానియల్

బంట్వారం: పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని కోట్‌పల్లి ఎంపీడీఓ డానియల్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు బాగా కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మంచి నీటి సరఫరాకు సంబంధించి పైప్‌లైన్‌ల లీకేజీలు లేకుండా చూడాలన్నారు. నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఆటంకం లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద కోట్‌పల్లి మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఎలీష, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.



అనంతగిరి: ఘనంగా రథోత్సవం



కుల్కచర్ల: మందిపల్ గ్రామంలో బతుకమ్మలతో మహిళలు



యాలాల: మండల కేంద్రంలో సందడి

గౌరమ్మను కొలిచి.. భక్తులు పరవశించి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గామాత వివిధ రూపాల్లో అమ్మవారు గురువారం ఆయా చోట్ల దర్శనమిచ్చారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తిని చాటుకున్నారు. వికారాబాద్‌లోని శ్రీ లక్ష్మి అనంతపద్మనాభ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర పండగైన సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలను పేర్చి సామూహికంగా ఆడిపాడారు. ఈ సందర్భంగా విద్యుద్దీపాల అలంకరణ జిగేల్‌మనిపించింది. – సాక్షి, నెట్‌వర్క్



అనంతగిరి: సింహ వాహనంపై ఊరేగుతున్న పద్మనాభుడు



అనంతగిరి: వైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారు



ధారూరు: దుర్గామాత అవతారం



దౌల్తాబాద్: దుర్గాదేవిగా అమ్మవారు



దుద్యాల్: హస్నాబాద్‌లో అమ్మవారి సేవలో భక్తులు



కొడంగల్ రూరల్ : అమ్మవారిని సేవలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్



పూడూరు: అంగడిచిట్టంపల్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న యువకులు



తాండూరు రూరల్: గౌతపూర్‌లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



తాండూరు: దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి, నాయకులు



తాండూరు: ఆర్డీఓ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు



వికారాబాద్‌లోని ఎస్పీ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు



తాండూరు: బతుకమ్మ వేడుకలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి



మోమిన్‌పేటలోని ఎన్కతలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అనంతగిరి: రథోత్సవంలో చిన్నారుల కోలాహలం



దోమ: పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



అనంతగిరి: కల్యాణ శోభతో స్వామి వారు



దుద్యాల్: పోలేపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొడంగల్ రూరల్ : బతుకమ్మలతో మహిళలు

వైద్యుల సూచనలు పాటించాలి

అనంతగిరి: మానసికంగా ఇబ్బంది పడుతున్న వారు వైద్యుల సూచనలు పాటించాలని మానసిక వైద్యుడు మనోజ్ అన్నారు. ఈ మేరకు గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్‌లోని రామయ్యగూడ పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యలకు ఒత్తిడి కాకుండా చూడాలన్నారు. వీరికి ముఖ్యంగా పోషకాహారం అందించడం, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపటం లాంటివి చేయాలన్నారు. మానసిక సమస్యలకు 14416 టోల్ ఫ్రీ నంబర్‌కు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నిరోషా, వైద్యాధికారి నిఖిల్, రేణుకుమార్, కృష్ణకాంత్, మురళి, ఏఎన్‌యం, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మనోజ్

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

యాలాల: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన కోస్గి శ్రీకాంత్‌గౌడ్‌కు మంజూరైన చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి ప్రజలకు చెందిన సీఎంఆర్‌ఎఫ్ సాయాన్ని త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇటీవల కాలంలో అన్ని మండలాలకు చెందిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌బాబా, నాయకులు మోయిజ్, అహ్మద్, గొల్ల చందు, బుర్నపురి నర్సింహులు తదితరులు ఉన్నారు.



చెక్కును అందిస్తున్న రాజేందర్‌రెడ్డి తదితరులు

అంత్యక్రియలకు ఆర్థికసాయం

కుల్కచర్ల: మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన వెన్నచేడు కిష్టయ్య ఆకస్మికంగా గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలుగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు.

అంతారంలో..

తాండూరు రూరల్: మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బొర్ర సంగమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందింది. అంత్యక్రియలకు పట్టణానికి చెందిన బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్‌కుమార్ ఆర్థికసాయం అందజేశారు.

కొందుర్గుకు రానున్న సీఎం

కొందుర్గు: కొందుర్గు మండల చరిత్రలో ముఖ్యమంత్రి రావడం మొదటిసారి అని స్థానికులు పేర్కొంటున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు షాద్‌నగర్ నుంచి పరిగి వైపు వెళుతూ అక్కడ తన వాహనాన్ని నిలిపినట్లు, మహబూబ్‌నగర్ వెళ్లడానికి రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ఆయన నిధులు మంజూరు చేశారని స్థానికులు గుర్తు చేశారు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి అధికార హోదాలో కొందుర్గు మండలానికి హాజరుకాలేదని సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా వాసి కావడం, మారుమూల గ్రామాలను అభివృద్ధి చేయాలనే తపన, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి ఫలితంగానే వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సీఎం కొందుర్గు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమిపూజ చేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

ఆర్‌ఎస్‌ఎస్ దసరా ఉత్సవాలు

పెద్దేముల్: రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) స్థాపించి వందేళ్లు అవుతున్న సందర్భంగా గురువారం ప్రదర్శన చేశారు. మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుంచి వీధుల గుండా స్వయం సేవకులు పథ సంచలన్ (భారీ ర్యాలీ) నిర్వహించారు. దీంతో గ్రామ ప్రజలు అడుగడుగునా వారికి స్వాగతం పలికారు. పెద్దేముల్, బంట్వారం మండలాల నుంచి సుమారు 100కు పైగా స్వయం సేవకులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వక్త గాజుల సిద్ధి రామయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు విద్యాసాగర్ పాల్గొన్నారు.

ధారూరులో..

ధారూరు: డాక్టర్ హెడ్గేవార్ ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించి వందేళ్లు అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో గురువారం కవాతు నిర్వహించారు. వీరభద్రేశ్వరస్వామి దేవాలయం నుంచి గ్రామంలోని వీధుల గుండా స్వయం సేవకులు ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన పథ సంచలన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ వక్త రాంప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను దేశానికి అందించిన హెడ్గేవార్ సేవలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, స్వయం సేవకులు పాల్గొన్నారు.



పెద్దేముల్: ర్యాలీ నిర్వహిస్తున్న స్వయం సేవకులు

నేడు ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచలన్

కొడంగల్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు పథ సంచలన్ ఉంటుందని కొడంగల్ ఖండ సంఘ చాలక్ బత్తుల మల్లయ్య తెలిపారు. విజయ దశమి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ నుంచి బస్టాండ్ సమీపంలోని అభయాంజనేయ స్వామి ఆలయం వరకు పథ సంచలన్ ఉంటుందన్నారు. సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా ఎమ్ఈఓ రాంరెడ్డి, వక్తగా ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారక్ రమేష్ జీ వస్తారని తెలిపారు.



ధారూరు: ప్రదర్శనలో పాల్గొన్న స్వయం సేవకులు